పత్రికాప్రకటన కాకినాడ, డిశంబర్ 4, 2018.

## జిల్లాలో 6న రెండవ విడత పేదరికం పై గెలుపు.
## నియోజకవర్గ స్థాయిలో యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు.

ఈ నెల 6వ తేదీన జిల్లాలో రెండవ విడత పేదరికం పై గెలుపు కార్యక్రమాన్ని నిర్వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మున్సిపల్ కమీషనర్లను యం.పి.డి.ఓ.లను ఆదేశించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టర్ మాట్లాడుతూ పేదరికం పై గెలుపు మొదటి విడత కార్యక్రమాన్ని జిల్లాలో నవంబర్ 12వ తేదీన డివిజన్ స్థాయిలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ సారి ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధిత బ్యాంకు అధికారులతో సమావేశాలు వెంటనే ఏర్పాటు చేసి రుణాల పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు . ఈ మెగా రుణ మేళా కార్యక్రమానికి బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని, ఈ మేరకు బ్యాంకర్లతో సమన్వయం చేయాలని ఎల్‌డియంను కలక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదరణ పథకం క్రింద ఇప్పటికే నియోజకవర్గ స్థాయిలో అందుబాటులో ఉంచిన టూల్ కిట్స్ పంపిణీ పూర్తి స్థాయిలో జరగాలన్నారు. 6వ తేదీన నిర్వహించే ఈ కార్యక్రమానికి ఆయా నియోజకవర్గాలలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించడంతో పాటు అధికారులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని కలక్టర్ ఆదేశించారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న గృహాల లబ్దిదారుల జాబితాను ఖరారు చేయాలని, అదే విధంగా లబ్దిదారుల వాటా కూడా సేకరించాలని మున్సిపల్ కమీషనర్లను కలక్టర్ సూచించారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఆధ్వర్యంలో నూతనంగా స్వయం శక్తి సంఘాలు ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కమీషనర్లను కలక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్ సుమిత్ గాంధీ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, జిల్లా పరిషత్ సిఇఓ బి.విద్యాసాగర్, ఎల్‌డియ ం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పత్రికాప్రకటన కాకినాడ, డిశంబర్ 4, 2018.

## స్వయం శక్తి సంఘాలను బలోపేతం చేయాలి.
## ఎ గ్రేడు సంఘాలు పెరగాలి. సి గ్రేడ్ సంఘాలు తగ్గాలి.

– కలక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలో డిఆర్‌డిఏ వెలుగు ఆధ్వర్యంలో పని చేస్తున్న మహిళా స్వయం శక్తి సంఘాల నైపుణ్యతలను పెంపొందించి వాటిని బలోపేతం చేయాలని కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో డిఆర్‌డిఏ, వెలుగు పథకాలను కలక్టరు సమీక్షిస్తూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న 85,439 స్వయం శక్తి సంఘాలలో 44,229 సంఘాలు ఎ గ్రేడ్‌లో ఉండి రాష్ట్రంలో మన జిల్లా ద్వితీయ స్థానంలో ఉందని , ఈ సంఘాలు 70 శాతం పైబడి ఏ గ్రేడ్‌లో ఉండేలా ప్రోత్సహించాలని కలక్టర్ సూచించారు. అదే విధంగా జిల్లాలో సి గ్రేడ్‌లో ఉన్న 968 ఎస్‌హెచ్‌జిలను బి మరియు ఎ గ్రేడ్‌లలో వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 45,133 సంఘాలకు 13.43 కోట్లు ఆర్థిక సహాయం అందించడం కాగా ఇప్పటి వరకు 42,278 సంఘాలు 13.08 కోట్లు బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు అందించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు డిసెంబరు నెలాఖరు నాటికి సాధించాలని కలక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో మెప్మా పిడి ఉమామహేశ్వరరావు ఎపిడిలు కుమార్, సోమేశ్వరరావు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

పత్రికాప్రకటన కాకినాడ, 4.12.2018

పాఠశాలల్లో డిజిటల్, వర్చ్యువల్ తరగతి గదుల వినియోగం మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తమ చాంబరులో సర్వశిక్షాభియాన్, విద్య, ఐసిడిఎస్, సాంఘిక, బిసి సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో డిజిటల్, వర్చ్యువల్ తరగతి గదులు ఏర్పాటు చేసిన పాఠశాలల్లో వాటి వినియోగంతో బోధనా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అన్ని పాఠశాలల్లో ఈ హాజరు అమలు పరచాలని ఆదేశించారు. జిల్లాలో అమలౌతున్న మద్యాహ్న భోజన పథకం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రుల సంతృప్తి స్థాయి 64 శాతంగా నమోదైందని, దీన్ని మరింత పెంచేందుకు పారిశుద్యం, ఆహార రుచి, నాణ్యత అంశాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలను ఏర్పాటు చేసి అవి సదా పనిచేసే స్థితిలో ఉంచాలని సూచించారు. అలాగే అన్ని పాఠశాలలకు విద్యుత్ సదుపాయం కల్పించాలని, ఉపాధి హామీ పథకం సమన్వయంతో చేపట్టిన ప్రహరీ గోడల నిర్మాణాలను సత్వరం పూర్తి చేసి, మరిన్ని పాఠశాలల్లో ఈ పనులు చేపట్టేందుకు ప్రతిపాదించాలన్నారు. జ్ఞానభూమి కార్యక్రమం క్రింద అన్ని కళాశాల్లో బయోమెట్రిక్ విధానం అమలులోకి తేవాలని ఆదేశించారు.

(....2)

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, రాజమండ్రి మున్సిపల్ కమీషనర్ సుమీత్‌కుమార్‌గాంధీ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి, బిసి సంక్షేమ శాఖ డిడి చినబాబు, జెఎన్‌టియుకే రిజిష్ట్రార్ సుబ్బారావు, డిఈఓ అబ్రహాం, ఎస్ఎస్ఏ పిఓ శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ, డిశంబర్ 4, 2018.**

**2.38 లక్షల హెక్టార్లలో రబీ సాగు**

**ఖరీఫ్ లో 13.76 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అంచనాలు.**

**ప్రాధమిక రంగాల సమీక్షలో కలక్టర్ కార్తికేయ మిశ్రా .**

జిల్లాలో రబీ సీజన్‌కు 2.38 లక్షల హెక్టార్లలో వివిధ పంటలను సాగు చేయడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా సూచించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో వ్యవసాయ అనుబంధ శాఖల ప్రగతిని కలక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ రబీ సీజనుకు సాగును తొందరలో చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని, దీని ద్వారా కాలువలు మూసే సమయానికి నిర్ధిత సమయంలో దిగుబడులు సాధించడానికి వీలవుతుందన్నారు. రబీలో చేపట్టే 1.63 లక్షల హెక్టార్లలో వరి సాగుకు నేరుగా విత్తనాలను చల్లే విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు 2.22 లక్షల హెక్టార్లలో వరి పండించగా 2.04 లక్షల హెక్టార్లలో కోతలు పూర్తయ్యాయన్నారు. ఖరీఫ్ సీజన్‌కు 13.76 లక్షలు మెట్రిక్ టన్నుల వరి ఉత్పతయ్యే అవకాశమున్నందున దీనికనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ప్రోత్సాహంలో భాగంగా రైతులకు నిర్దేశించిన రైతు రథం ట్రాక్టర్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,49,012 మంది కౌలు రైతులకు 856.76 కోట్ల రుణ సౌకర్యం కల్పించిందన్నారు. అదే విధంగా రబీ సీజనుకు 2,74,304 మంది రైతులకు 3251 కోట్లు పంట రుణాలు అందించటం జరిగిందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని 36 క్లస్టర్లలో అమలు చేయడం జరుగుతుందని, ఈ విధనాన్ని మరింత విస్తరింపజేయాలని కలక్టరు సూచించారు. జిల్లాలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నిర్దేశించిన 47 గోకులాలు, వెయ్యి మినీ గోకులాల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలక్టరు సూచించారు. అదే విధంగా పశువుల్లో ఏలిక పాముల నిర్మూలన, టీకాలు, కృత్రిమ గర్భోత్పత్తి విధానాల లక్ష్యాలను సాధించాలన్నారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో వేట నిషేద సమయంలో 20 వేల 500 మంది మత్స్యకారులకు 8.20 కోట్ల మేర ఆర్ధిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ ఆర్ధిక సంవత్సరంలో మత్స్యకారులకు జీవనోపాధులు పెంపొందిచడానికి 3651 మత్స్యకారులకు 17 కోట్లతో ప్రత్యేక పధకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఉద్యానవన శాఖ లో పోలీహౌస్ షెడ్ నెట్స్ 43,080 లక్ష్యంకాగా 57432 మంజూరు చేసారని ఈ పనులన్నిటిని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు,డిఆర్ఓ ఎస్‌వివిఎస్ సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడి శ్రీనివాసరావు, మత్స్యశాఖ జేడి వి.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ పిడి ఎస్.రామ్మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)